# ఉపాధి పనుల్లో పురోగతి కనిపించాలి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు సిటీ: ఉపాధి హామీ పనుల్లో ప్రతి వారం స్పష్టమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండలస్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పని దినాల కల్పనలో లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధి కూలీల మొబలైజేషన్, సగటు వేతనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేలో రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని పక్కాగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందించే సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించబోనని హెచ్చరించారు. మ్యాపింగ్‌లో లేని రేషన్ కార్డుదారులను గుర్తించడంతో పాటు భూముల రికార్డుల పరంగానూ పరిశీలించి మిస్సింగ్ సిటిజన్స్‌ను మ్యాపింగ్ చేయాలని చెప్పారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎన్‌పీసీఐ సర్వే త్వరగా చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు ఆధార్‌కార్డు మంజూరుపై దృష్టి సారించాలని, ఆధార్‌కార్డు జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. సచివాలయ ఉద్యోగులు ఉదయం, సాయంత్రం కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాలని స్పష్టం చేశారు.

అంసఘటితరంగ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డుల నమోదు ప్రక్రియను సచివాలయ ఉద్యోగులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో చిన ఓబులేసు, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ జోసఫ్, హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీపీఓ వెంకట నాయుడు, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, సర్వే శాఖ ఏడీ గౌస్‌బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

## పోలేరమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం

సంతనూతలపాడు: సంతనూతలపాడులోని అంబేడ్కర్‌నగర్‌లో గల పోలేరమ్మ ఆలయాన్ని ఎన్నారై డాక్టర్ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్ సోమవారం సందర్శించారు. ఆలయ అభివృద్ధికి 50 వేల రూపాయలను ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధి మార్పుడి శ్రీనివాసరావుకు అందజేశారు. ఆలయ అర్చకుడు పలతోటి శివరామకృష్ణ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్ సోదరుడు బాబూరావు, టీఎన్టీయూసీ అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు, పావులూరి నారాయణస్వామి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న సూదనగుంట బాబూరావు

## గ్రంథాలయంలో ఆరోగ్యంపై అవగాహన

ఒంగోలు సిటీ: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బి.భరణికుమార్, వెల్ నెస్ కోచ్, సిబ్బంది గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు ఫ్రీ బాడీ ఫ్యాట్, బీఎంఐ చెకప్ చేశారు. ఈ సందర్భంగా బి.భరణి కుమార్ మాట్లాడారు. ఉప గ్రంథపాలకులు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ ఆరోగ్యానికి సంబంధించిన మంచి కార్యక్రమం గ్రంథాలయంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రంథాలయ సిబ్బంది, హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం సిబ్బంది ఆదిలక్ష్మి, నాగేశ్వరి, పవన్, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల అందజేత

నాగులుప్పలపాడు: విద్యాదాత, పేదల పెన్నిధి నెప్పల సుబ్బారాయుడు పుట్టినరోజు సందర్భంగా సోమవారం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, మెటీరియల్ అందజేశారు. చీర్వానుప్పలపాడు మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గుమ్మడి సురేష్, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న ఉపాధ్యాయులు